


అవినీతి పోలీస్

- కొందరి తీరుతో పోలీసులంతా అభాసుపాలు
- రాజకీయ జోక్యంపై పోస్టింగులతో మామూళ్ల మత్తు
- కేసులను తారుమారు చేయడం కోసం రూ.లక్షల్లో డబ్బులు వసూలు
- గద్వాల జిల్లాలో పోలీసుల పరువు తీస్తున్న పలువురు అవినీతి అధికారులు
- ఇప్పటికే డీజీపీ, డీఐజీకి ఫిర్యాదులు చేసిన బాధితులు.. ప్రజాప్రతినిధులు
- అంతర్గత విచారణతో కొందరికి స్థానచలనం.. మరికొందరి బదిలీకి అవకాశం
- కొన్ని నెలలుగా ఒక రింగ్ మాస్టర్ కనుసన్నల్లో అక్రమ, అవినీతి కార్యక్రమాలు



మహబూబ్‌నగర్, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎక్కడైనా ప్రజలకు అన్యాయం జరిగితే.. న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేస్తారు. కానీ జోగుళాంబ గద్వాల జిల్లాలో కొందరు పోలీసులే సరైన న్యాయం చేయడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో ఈ ఘటనలు పెరిగిపోయాయి. కేసు ఏదైనా కావొచ్చు.. బాధితులు ఉన్నతాధికారుల వద్ద తమ గోడును వెళ్లబోసుకోవడానికి వెళ్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు సైతం రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు అందజేస్తున్నారు. ప్రధానంగా రాజకీయ జోక్యంతో పోలీసు పోస్టింగులు ఎక్కువగా జరుగుతుండటంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా అవినీతి కార్యక్రమాలు పెచ్చరిల్లుతున్నాయి. ఇసుక అక్రమ రవాణా, పేకాట, భూ పంచాయితీలు, కుటుంబ కలహాలు, అక్రమ సంబంధాల కేసుల్లో భారీగా అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసు శాఖలో పలువురు అధికారులు కేసులను పరిష్కరించడంలో ముందుండటంతో పాటు పలు సామాజిక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు. వారి పట్ల ప్రజల్లో కూడా సానుకూల వైఖరి ఉంటోంది. కానీ కొందరు అధికారులు.. కేవలం ప్రజాప్రతినిధులు, నాయకుల మెప్పు పొందడం కోసం విపరీతమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీనివల్ల సత్వర న్యాయం జరగకపోగా.. బాధితులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. దాంతో పోలీసులు అందరూ అభాసుపాలవుతున్న పరిస్థితి నెలకొంది. ఇటీవలి కాలంలో కొంతమంది చేస్తున్న పనులపై రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులు కూడా సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఆ నేపథ్యంలోనే పలువురికి స్థానచలనం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్న కేసులను కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గతంలోనూ ఈ జిల్లా పరిధిలో పోలీసుల తీరుపై ఆరోపణలు వెల్లువెత్తాయి. స్పెషల్ బ్రాంచ్ టీంలను పెట్టి మరీ ఓ ఏఎస్పీ స్థాయి అధికారితో సదరు పోలీసు అధికారులను విచారించిన ఘటనలు ఉన్నాయి. సంచలనం కలిగించిన న్యూడ్ కాల్స్ ఘటనలో కూడా పలువురు పోలీసు అధికారులపై అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. కొందరికి స్థానచలనం కూడా జరిగింది. అయినప్పటికీ కొందరి తీరు మారడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

మచ్చుకు కొన్ని ఉదాహరణలు..

ఇటీవల పేకాట కేసులో కొందరు పోలీసులు చేతివాటం ప్రదర్శించారనే విషయంలో జిల్లాలో సంచలనంగా మారింది. గద్వాల జిల్లా ఉండవల్లి సమీపంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఒక ప్రత్యేక బృందం దాడులు నిర్వహించింది. 15 మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.2.11 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే రూ.30 లక్షల పైచిలుకే పట్టుబడిందని, పేకాట రాయుళ్లకు సంబంధించిన బంగారు ఆభరణాలు కూడా తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధి ఏకంగా తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు చేశారు. అలాగే గద్వాల మండలంలో ఇటీవల ఫిల్టర్ ఇసుకను రవాణా చేస్తుండగా, ట్రాక్టర్ బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆ కేసును ఇసుక తరలిస్తుండగా అని కాకుండా రాళ్లను లోడ్ చేస్తుండగా మృతి చెందాడని సీన్ ఆఫ్ అఫెన్స్ కూడా మార్చినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో దాదాపు రూ.మూడు లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణా విషయంలో ట్రాక్టర్‌కు రెండు వేల చొప్పున.. టిప్పర్‌కు రూ.10 వేల చొప్పున తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఓ వివాహేతర సంబంధం కేసులో ఒక ప్రభుత్వ అధికారిని కొట్టి చంపిన చంపగా ఓ పోలీసు అధికారి రూ. లక్షల్లో లంచం తీసుకున్నారనే విమర్శలు ఉన్నాయి. కొంతమంది రైతులు మక్తల్‌కు చెందిన వ్యాపారికి ధాన్యం అమ్మితే డబ్బులు ఇవ్వలేదు.. ఈ విషయంలో కూడా సెటిల్‌మెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒక మిస్సింగ్ కేసు విషయంలో తప్పుదోవ పట్టించేందుకు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఒక మండలంలో వివాహేతర సంబంధాన్ని ఓ బాలిక చూసిందనే కారణంతో ఆమెను ఉరివేసి చంపి, అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ విషయమై బాధితుడు డీఐజీని కలిసి ఫిర్యాదు చేశారు. ఒక భూ పంచాయతీ విషయమై కూడా ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదని ఓ బాధితుడు డీఐజీని కలిసి విన్నవించారు. కేటీదొడ్డి మండలంలో ఓ బాలికపై అత్యాచారం జరిగిందని ఫిర్యాదు చేయగా.. చాలారోజులు కేసు నమోదు చేయలేదని, సెటిల్‌మెంట్ కోసం ప్రయత్నించారని బాధితురాలు డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. అప్పుడు కేసు నమోదు చేశారు.

జోగుళాంబ గద్వాల జిల్లాలో ఓ రింగ్ మాస్టర్ కనుసన్నల్లోనే పలు కార్యక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. రాజకీయ అనుగ్రహంతో పోస్టింగ్ తెచ్చుకున్న ఆ రింగ్ మాస్టర్.. ఉన్నతాధికారులను కూడా లెక్క చేయలేదని విమర్శలు ఉన్నాయి. పలువురి పోస్టింగ్‌ల విషయంలో కూడా తనుకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. గద్వాల జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధి డీజీపీకి ఇలాంటి పోలీసు అధికారులపై నేరుగా ఫిర్యాదు చేయగా.. సదరు రింగ్‌మాస్టర్‌కు స్థానచలనం జరిగింది. ఓ పోలీసు అధికారి కూడా అతనికి సహకరించినట్లు సమాచారం. ప్రస్తుతం కొందరికి స్థానం చలనం జరగ్గా.. అంతర్గత విచారణను పోలీసు ఉన్నతాధికారులు కొనసాగిస్తున్నారు. మరికొందరికి కూడా త్వరలో స్థాన చలనం జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఈ తరహా విధానాలకు స్వస్తి పలికితే మంచి పేరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేసుల నమోదు.. తప్పుదారి పట్టించుకుండా ఉండటం, రాజకీయ జోక్యానికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటివి వెనువెంటనే చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత జిల్లా ఎస్పీ కూడా ఈ తరహా ఘటనలపై సీరియస్‌గా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బాధితులు తమ దృష్టికి విషయాలను తేవాలని పలు సందర్భాల్లో ఆయన కోరుతున్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి ఘటనలు జరిగితే నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రింగ్ మాస్టర్ కనుసన్నల్లో..



మహబూబ్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

యూత్ కాంగ్రెస్‌లో ఎన్నికల కోలాహలం

- రేపటి నుంచి నెల రోజుల పాటు ఆన్‌లైన్‌లో ఓటింగ్
- ఉమ్మడి పాలమూరులోని అన్ని జిల్లాల్లో పోటాపోటీ
- ఎమ్మెల్యేలు, చైర్మన్లు, కౌన్సిలర్‌ల మద్దతు కోసం పోటీదారుల ప్రయత్నాలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 8: పదేళ్ల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్నందున పార్టీలోని పదవులకు డిమాండ్ పెరిగింది. కాంగ్రెస్‌లో పార్టీ పదవుల తరువాత అత్యంత కీలకమైన విభాగం యువజన కాంగ్రెస్. పార్టీ తరఫున ఏ కార్యక్రమం చేయాలన్నా యువజన కాంగ్రెస్ ప్రముఖపాత్ర పోషిస్తుంది. పార్టీలో ఇదివరకు నామినేషన్ పద్ధతిలో చేసే నియామకాలకు రాహుల్‌గాంధీ స్వస్తిపలికి, ఎన్నికల ద్వారానే సమర్థులకు అవకాశం ఇవ్వాలనే విధానాన్ని తెచ్చారు. దీంతో యువజన కాంగ్రెస్‌కు ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టారు. ఇప్పటికే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ పూర్తి చేయగా, రేపటి నుంచి నెల రోజుల పాటు ఓటింగ్ జరుగనుంది. బరిలో నిలిచిన వారిలో నచ్చిన అభ్యర్థికి ఆన్‌లైన్‌లో ఓటు వేయొచ్చు. 18-35 ఏళ్ల వయస్సున్న యువత ఎవరైనా ఈ ఆన్‌లైన్ ఓటింగ్‌లో పాల్గొనవచ్చు.

అన్ని జిల్లాల్లో పోటాపోటీ

రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటంతో పదవులకు తీవ్ర పోటీ నెలకొంది. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి ఉమ్మడి పాలమూరులోని అన్ని జిల్లాల్లో పోటాపోటీ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లాలో యువజన విభాగంలో ముందు నుంచి చురుగ్గా పాల్గొంటున్న ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేశ్, ప్రస్తుతం ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్, జడ్చర్లకు చెందిన నాగసాల శ్రీనివాస్, బాలానగర్‌కు చెందిన మహేశ్, మోహన్ పోటీపడుతున్నారు. ఎవరికి వారు ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు గట్టి ప్రయత్నాలే చేసుకుంటున్నారు. నారాయణపేట జిల్లా నుంచి కోట్ల మధు, మనోజ్, వినోద్, విజయ్ అధ్యక్ష పదవికోసం పోటీపడుతుండగా, వనపర్తి జిల్లా నుంచి ప్రస్తుతం యూత్ ప్రెసిడెంట్ దివాకర్, ఉపాధ్యక్షుడు పీర్ల పాండుతోపాటు ఆదిత్య, శివకుమార్ పోటీలో ఉన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి అసెంబ్లీ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు పరశురాం, కొత్తపల్లి వినోద్‌కుమార్, అచ్చంపేటకు చెందిన శ్రీనివాస్‌రాథోడ్, అచ్చంపేట అసెంబ్లీ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌యాదవ్ తలపడుతుండగా, ఇక గద్వాల జిల్లాలో చిట్టెం పురుషోత్తంరెడ్డి, తిరుమల్ పోటీలో ఉన్నారు.

ఒకరు.. ఆరు ఓట్లు

ఓటింగ్‌లో పాల్గొనే వారు ఒకరు ఆరుగురికి ఓటు వేయాల్సి ఉంటుంది. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, టౌన్ అధ్యక్షుడు, అసెంబ్లీ అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి ఇలా నాలుగు ఓట్లతోపాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి కూడా ఓటు వేయాల్సి ఉంటుంది. ఓటుతోపాటు రూ.50 ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఈ డబ్బులు పోటీలో ఉన్నవాళ్లే చెల్లిస్తారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడికి సంబంధించిన ప్యానెల్ వారు తమకు మద్దతుగా ఓట్లు వేసిన వారి డబ్బులను చెల్లిస్తారు.

నాయకుల మద్దతు కోసం ప్రయత్నాలు

పోటీలో ఉన్న అభ్యర్థులు తమకు మద్దతు తెలపాలని ఆయా జిల్లాలకు చెందిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల మద్దతు కోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అదేవిధంగా యూత్ ఎన్నికలు కావడంతో ఆయా జిల్లాల్లోని మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్ మద్దతు కూడా కీలకంగా మారినందున వారి చుట్టూ తిరిగి తమకు మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఎమ్మెల్యేలు ఎవరికి మద్దతు ఇస్తే ఆ నియోజకవర్గంలో మెజారిటీ ఓట్లు పడతాయని వారికి పడతాయని అభ్యర్థులు భావిస్తున్నారు. అందుకే అవకాశం ఉన్న ప్రతీ సందర్భంలో వారిని కలిసి మద్దతు కోరుతున్నారు. కాగా ఇవి పార్టీకి సంబంధించిన ఎన్నికలు కావడం, పోటీలో ఉన్నవాళ్లంతా కావలసిన వారే కావడంతో.. ఎవరు వచ్చినా నీకే మద్దతని నాయకులు చెబుతున్నట్లు తెలుస్తోంది. బరిలో నిలిచిన అభ్యర్థులు ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని, ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. మాజీ యువజన నాయకుల మద్దతూ కూడగడుతున్నారు. యువతను ఆకట్టుకునేందుకు వారికి మర్యాదలు చేస్తున్నారు.

43 మంది విద్యార్థులకు అస్వస్థత

- ప్రైవేటు పాఠశాల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్



అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ విద్యార్థి



వసతి గృహంలో కుళ్లిపోయిన ఆలుగడ్డలు

అచ్చంపేట, ఆగస్టు 8 : నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలోని ఆక్స్‌ఫర్డ్ మోడల్ పాఠశాలలో గల వసతి గృహంలో కలుషిత ఆహారం తిని 43 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం చోటుచేసుకున్నది. ఆక్స్‌ఫర్డ్ మోడల్ పాఠశాల వసతి గృహం 640 మంది విద్యార్థులకు గాను 525 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారంగా దోసకాయతో పాటు ఆలుగడ్డ పప్పుతో కూడిన చపాతీలు వడ్డించారు. పాఠశాల ప్రార్థన సమయంలో ఒక్కొక్కరుగా ఎనిమిది మంది విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయారు. వారిని ఆసుపత్రికి తరలించగా మరికొంత మంది విద్యార్థులు తరగతి గదిలో స్పృహ తప్పి పడిపోవడంతో వారిని కూడా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కొంత మంది విద్యార్థులు వాంతులు కూడా చేసుకున్నారు. ఇలా మొత్తం 43 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన ప్రిన్సిపాల్ శేఖర్ 108, 102 అంబులెన్స్‌లలో అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యులు విద్యార్థులకు వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో తారాసింగ్, డీఎస్పీ శ్రీనివాసులు ఆక్స్‌ఫర్డ్ మోడల్ స్కూల్‌లోని వసతిగృహాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితిని డీఎం అండ్ హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు ఇలాంటి భోజనాలు పెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం రాత్రి కూడా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేదని తెలిసింది. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు మహేష్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

ఆపదలో.. అడవి బిడ్డలు

- నల్లమల లోతట్టు ప్రాంత చెంచులకు అందని తాగునీరు, విద్య, వైద్యం
- పౌష్టికాహారం లేక రక్తహీనతతో ఇక్కట్లు
- అటవీ ఉత్పత్తులకు అందని గిట్టుబాటు ధర.. కరువైన ఉపాధి
- నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

మన్ననూర్, ఆగస్టు 8: నల్లమల లోతట్టు ప్రాంత పెంటల్లోని చెంచులు దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఏళ్ల తరబడి వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరులో చెంచుల అభివృద్ధి కోసం ఐటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కానీ ప్రత్యేక అధికారి, యంత్రాంగం లేకపోవడంతో చెంచుల సమస్యలు పరిష్కరించే వారు కరువయ్యారు. నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చెంచుల సమస్యలపై 'ఆంధ్రజ్యోతి' కథనం..

విద్య, వైద్యం అందించాలి



మల్లాపూర్‌లో చెంచులు నీళ్లు తెచ్చుకునే బావి

చెంచు చిన్నారులు విద్యాభ్యాసానికి నోచుకోవడం లేదు. అప్పాపూర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో బోధన అంతంత మాత్రంగానే ఉండగా, ఒక ఉపాధ్యాయుడు విధులకు సక్రమంగా హాజరు కావడంలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రతీ పెంటలో ఒక అంగన్‌వాడీ కేంద్రంతో పాటు, పాఠశాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో ఐటీడీఏ పరిధిలో ఒక అదనపు వైద్యాధికారితో పాటు, డాక్టర్, ఆరోగ్య సిబ్బంది జాతీయ ఆరోగ్య మిషన్ అంబులెన్సు ద్వారా చెంచు పెంటల్లో వైద్య శిబిరాలు నిర్వహించి.. మందులు పంపిణీ చేసేవారు. మన్ననూరులో ఉండే సంచార వైద్యశాల, ఉప మలేరియా అధికారి కార్యాలయాలను ఎత్తేశారు. ఆ వైద్య సేవలను కొనసాగించాల్సి ఉంది.

తాగునీటి ఎద్దడి

చెంచు పెంటల్లో చాలా వరకు తాగునీటి కొరత ఉంది. మల్లాపూర్ పెంటలో బోర్లు పని చేయకపోవడంతో అడవిలోని ఊట బావి నుంచి చెంచులు తాగునీటిని తెచ్చుకుంటున్నారు. ఈర్లపెంట, సంగిడి గుండాల, మేడిమొల్కల పెంటల్లోనూ సౌరశక్తి బోర్లు పనిచేయడం లేదు. దాంతో వారు కూడా ఈర్ల పెంటలోని బావి నుంచే నీటిని తీసుకెళ్తున్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న అర్హత ఉన్న చాలా మంది రైతులకు హక్కు పత్రాలు అందించాల్సి ఉంది. బౌరాపూర్‌పెంట నుంచి మేడిమొల్కల, ఈర్లపెంట వరకు మట్టి రోడ్డుకు, కొమ్మనపెంట, కొల్లంపెంట రోడ్డుకు మరమ్మతులు చేయాల్సి ఉంది. నల్లమలలోని చెంచులు టైగర్ ట్రాకర్లుగా విధులు నిర్వహించి పెద్ద పులుల సంరక్షణకు అందిస్తున్న సేవలు అమోఘమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల అభినందించారు. అడవిలో చేపట్టనున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో చెంచులను భాగస్వామ్యులుగా చేసి, ఉపాధి కల్పించాల్సి ఉంది.



నల్లమలలోని పూరిగుడిసెలో నివాసం ఉంటున్న ఓ చెంచు కుటుంబం

మరో సారి పోరుబాట

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ నాదేండ్ల మనోహర్, మాజీ గవర్నర్ తమిళిసై చెంచు పెంటల్లో పర్యటించారు. చెంచుల అభివృద్ధికి తోడ్పాటును అందించే ప్రయత్నం చేసినా అమలుకు నోచుకోవడం లేదు. విద్య, వైద్యం, రహదారుల నిర్మాణం, పౌష్టికాహారం, పోడు వ్యవసాయానికి ప్రోత్సాహం, ఆధార్, రేషన్ కార్డులు, చెంచు ఉపాధి హామీ, సేకరించిన అటవీ ఉత్పతులకు గిట్టుబాటు ధర వంటి వాటికి చెంచులు నోచుకోవడం లేదు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఒకటిన చలో అసెంబ్లీ పాదయాత్ర చేసేందుకు నల్లమల చెంచులు శ్రీకారం చుట్టగా, ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి చెంచులతో చర్చించారు. ఈ నెల 12న సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడంతో చెంచులు పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేశారు.

గవర్నర్ దత్తత తీసుకున్నా.. అందని పౌష్టికాహారం

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలో గల 20 చెంచు పెంటల్లో 8,648 మంది చెంచులు నివాసం ఉంటున్నారు. వారిలో నల్లమలలోని చెంచులు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లుగా పరిశోధనల్లో తేలింది. దాంతో మాజీ గవర్నర్ తమిళిసై నల్లమలలోని అప్పాపూర్, బౌరాపూర్ పెంటలను రెండేళ్ల క్రితం దత్తత తీసుకున్నారు. పౌష్టికాహార లోపం సమస్య తలెత్తకుండా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించారు. గిరిరాజ కోళ్లను పంపిణీ చేశారు. పౌష్టికాహారాన్ని అందించే ఇప్పపువ్వుతో తయారు చేసిన మగువ లడ్డూలను పంపిణీ చేశారు. మొదట్లో కార్యక్రమం సజావుగా సాగినా, ప్రస్తుతం నిలిచి పోయింది. గిరిరాజ కోళ్లు మృతి చెందాయి. చెంచు మహిళలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలు సక్రమంగా అందకపోవడంతో వారు రక్తహీనతతో బాధపడుతున్నారు.

నేడు తేళ్ల పంచమి

నారాయణపేట, ఆగస్టు 8 : దేశ వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను నిర్వహించు కునేందుకు సిద్ధమౌతుండగా.. నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని కర్ణాటక రాష్ట్రం యాదగిరి తాలూకా కందుకూర్ గ్రామస్థులు మాత్రం తేళ్ల పంచమి వేడుకలను జరుపుకోనున్నారు. గ్రామంలోని కొండమవ్వ గుట్టపై కొలువుదీరిన తేళ్ల దేవతను ఆరాధిస్తూ, తేళ్ల పంచమిని నిర్వహించుకోవడం ఆచారంగా వస్తోంది. విష ప్రాణులు, క్రిమికీటకాలంటేనే భయపడే సామాన్యులకు విరుద్ధంగా ఈ ప్రాంతవాసులు తేళ్లను చేతులు, నాలుక, తల, ముఖం, ఒంటిపై ఉంచుకోవడం గమనార్హం. కొండపై ఉన్న రాళ్లను కదిపితే వచ్చే తేళ్ళను పట్టుకొని వాటితో సరదాగా ఆడుకుంటారు. ఆ తేళ్లు కుట్టవని, కుట్టినా ఆలయంలోని విభూదిని రుద్దుకుంటే ఏమీ కాదని గ్రామస్థులు చెబుతుంటారు. ఈ తేళ్ల పంచమిని చూడాలంటే నారాయణపేట జిల్లా కేంద్రానికి 25 కిలో మీటర్ల దూరంలో ఉన్న కందుకూరు వెళ్లాల్సిందే.



తేలును నోటిపై ఉంచుకున్న యువకుడు (ఫైల్)

ఆంధ్రజ్యోతి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ
ఆంధ్రజ్యోతి దినపత్రిక మహబూబ్‌నగర్
జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి అనుభవం కలిగిన
జర్నలిస్టులు, గ్రాఫిక్ డిజైనర్లు కావాలి

జర్నలిస్టులు
- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- క్వార్క్‌ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

గ్రాఫిక్ డిజైనర్లు
- ఇంటర్/డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 45 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై కొంత పట్టు ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఐదేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- తెలుగు టైపింగ్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్, అడోబ్ ఫొటోషాప్‌లో నైపుణ్యం ఉండాలి.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరు కండి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ 12.08.2024
సమయం ఉదయం 10.00 గంటలకు
వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 9985410678
చిరునామా: ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, తిరుమల హిల్స్, అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి జైలుశిక్ష

ఊర్కొండ, ఆగస్టు 8 : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష, వంద రూపాయలు జరిమానా విధించారు. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం కురిమిద్ద గ్రామానికి చెందిన వెంకటేష్ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల రహదారిపై డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. గురువారం అతన్ని కల్వకుర్తి కోర్టులో హాజరుపరుచగా మెజిస్ట్రేట్ కావ్య ఒకరోజు జైలుశిక్షతో పాటు, వంద రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఇంటి పునాదిలో ఆరు పాములు



ఉదండాపూర్ గ్రామంలో పట్టుకున్న పాములు

జడ్చర్ల, ఆగస్టు 8 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామంలో మేస్త్ర సోమయ్య ఇంటి పునాదిలో ఆరు పాములను గురువారం జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు, ప్రొఫెసర్ డాక్టర్ సదాశివయ్య అధ్వర్యంలో పట్టి సంరక్షించారు. ఇంటి పునాది వద్ద ఒక పాము కనిపించడంతో సోమయ్య వెంటనే డాక్టర్ సదాశివయ్యకు సమాచారం అందించారు. దీంతో ఆయన శిష్యులు రాహుల్, చంద్రశేఖర్‌లతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని ఆ పామును పట్టుకున్నారు. పునాదికి ఉన్న రంధ్రంలో నుంచి మరో పాము రావడంతో ఆ పామును సైతం పట్టుకున్నారు. అనంతరం రంధ్రాన్ని కొంత తవ్వగా ఒకే చోట ఆరు పాములున్నట్లుగా గుర్తించారు. పట్టుబడిన పాములు విషరహితమైనవని వాటిని శాస్త్రీయంగా అంఫియాస్మాస్టోలేటమ్ అంటారని వివరించారు. ఈ రకం పాములు గుంపులు గుంపులుగా ఉంటాయని, ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, వాటిని చంపకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. పట్టుకున్న పాములను అటవీ ప్రాంతాల్లో వదిలిపెడతామని తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల
ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30
శాంతి 70 - నారాయణగూడ 7.30,11.00,2.15,6.00,9.30
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30
GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
మెట్రో 70ఎంఎం - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 6.10pm
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.25
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,11.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.10pm
PARAMJYOTHI FILMS 9848028739

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
గలేరియా - పంజాగుట్ట 11.05am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.20pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
RAJENDRA FILMS 9848162553

నేడే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల




ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00
SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



నేడే బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA THRO GANESH BHARI 9296509333

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (ఆదివారం నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

పాము కాటుతో రైతు మృతి


నాగయ్య (ఫైల్)

ఊర్కొండ, ఆగస్టు 8 : పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రాచాలపల్లిలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గుల నాగయ్య(55) గురువారం తన వ్యవసాయ పొలంలో వరి నాటు పనులు నిర్వహిస్తున్న క్రమంలో పాము కాటు వేసింది. తీవ్ర రక్తస్రావం అవుతుండగా గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమచికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని ఓ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తుండగానే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉండగా, కూతురి వివాహం ఇటీవలే అయిందని పేర్కొన్నారు.

మద్యం మత్తులో మరదలిపై బావ దాడి

» కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు

పెబ్బేరు, ఆగస్టు 8 : మద్యం మత్తులో సొంత మరదలిపై దాడికి పాల్పడిన బావను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై హరి ప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వడ్డె కురుమూర్తి భార్య గతంలో చనిపోవడంతో అతనితో పాటు, ఇద్దరు పిల్లలు తమ్ముడి ఇంట్లో ఉంటున్నారు. కురుమూర్తి బుధవారం మద్యం మత్తులో తమ్ముడి ఇంటికి వెళ్లి తన పిల్లలతో గొడవపడ్డాడు. ఆ తర్వాత మరదలిపై దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కురుమూర్తిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

» మహిళను ఆసుపత్రికి తీసుకెళ్తూ ప్రాణాలు పోగొట్టుకున్న యువకుడు

ఊట్కూర్, ఆగస్టు 8 : పాము కాటుకు గురైన చిన్నమ్మకు చికిత్స చేయించడానికి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం నారాయణపేట జిల్లా పరిధిలోని సింగారం సమీపంలోగల దత్తబృందావన్ కళాశాల వద్ద చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊట్కూర్ మండలం ఎర్గట్‌పల్లి గ్రామానికి చెందిన అనిత, నర్సిములు దంపతుల కుమారుడైన అభినవ్(18) తన చిన్నమ్మ సుజాత నాలుగురోజుల క్రితం పాము కాటుకు గురి కావడంతో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని మంగళవారం డిశ్చార్జి అయి గ్రామానికి తిరిగి వచ్చింది. గురువారం మళ్లీ ఆరోగ్యం బాగా లేకపోవడంతో అనుమానం వచ్చిన సుజాత ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌కు చూపించుకోవాలని అభినవ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై నారాయణపేట ఆసుపత్రికి బయలుదేరి వెళ్లింది. తిప్రస్‌పల్లి గ్రామం దాటిన తర్వాత నారాయణపేట సమీపంలోని దత్తబృందావన్ కళాశాల సమీపంలో రోడ్డుకు ఎద్దులు అడ్డంగా రావడంతో వాటి నుంచి తప్పించుకునే క్రమంలో బైక్ అదుపు తప్పి అభినవ్ రోడ్డుపై పడిపోయాడు. తల వెనుకభాగంలో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న సుజాత తలకు, ముఖంపై గాయాలై చెవుల నుంచి రక్తం వస్తుండటంతో అటుగా వెళ్తున్న స్థానికులు పోలీసులు, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం గాయపడిన సుజాతకు ప్రథమచికిత్స చేసి మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా ఆమె అక్కడ చికిత్స పొందుతున్నది. అలాగే మృతి చెందిన అభినవ్‌కు నారాయణపేట ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. యుక్త వయస్సులో ఉన్న యువకుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించడం అందరినీ కంటతడి పెట్టించింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.







ఆగస్టుపైనే.. ఆశలు

» వర్షాభావం.. ఎండుతున్న పంటలు
» ముసురువానలతో నిండని చెరువులు, కుంటలు
» గతేడాదికంటే 2.55 మీటర్ల లోతుకు నీటిమట్టం
» వరి సాగుపై తీవ్ర ప్రభావం

వానాకాలం ప్రారంభమై రెండు నెలలైనప్పటికీ సరైన వర్షాలు కురవక పోవడంతో చెరువులు, కుంటలు నిండలేదు. ఆరుతడి పంటలను కాపాడుకునేందుకు రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఏటా ఆగస్టులో సాధారణంకన్నా అధిక వర్షపాతం నమోదవుతుండటంతో ఈసారీ కురుస్తుందని ఆశిస్తున్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో 1,70,445 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు కేవలం 23,453 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు.


ఎండుతున్న మొక్కజొన్న పంట

పాలమూరు, ఆగస్టు 8 : మహబూబ్‌నగర్ జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవటంతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. వర్షాభావంతో కరువుఛాయలు కమ్ముకుని చివరకు ఆగస్టులో కురిసే వర్షాలపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే భారీ వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండుకుండను తలపించాలి. వానాకాలం ప్రారంభమై రెండు నెలలైపోయినా వచ్చిన ముసురువానలకు చెరువులు, కుంటలు నిండనే లేదు. జిల్లాలో ప్రతీరోజూ ఎక్కడా ఒక చోట చిరుజల్లులు కురుస్తున్నా సాగునీటి వనరులు ఖాళీగానే ఉన్నాయి. వరిని ఎలా సాగు చేయాలని రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటివరకు కేవలం బోర్లు, బావుల కింద మాత్రమే వరినాట్లు వేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో వాడిపోయిన పంటలను కాపాడుకునేందుకు చివరి ప్రయత్నాలను శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఆగస్టులో వర్షాలు కురిస్తే సాగు చేయాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేసి రైతులకు చెబుతున్నారు. యాసంగిలో రైతులు సాగుచేయాల్సిన స్వల్పకాలిక పంటలపై అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారు.

ఆగస్టులో వచ్చే వర్షాలపైనే ఆశలు

జూన్‌లో సకాలంలో తొలకరి వర్షాలు 82.8 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉండగా.. 102.8 మి.మీ. వర్షం పడింది. అంటే 20 శాతం అధిక వర్షం పడటంతో మెట్ట పంటలు పెద్ద ఎత్తున సాగుచేశారు. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, జొన్న పంటలు ఎక్కువగా వేశారు. జూలైలో 144.4 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా 227.7 మి.మీ. నమోదైంది. రెండింతలు వర్షం పడినా ఆరుతడి పంటలకే అనుకూలంగా ఉంది. ఆకాశం మేఘావృతమైనప్పటికీ రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు పడినా పాలమూరులో వర్షాలు తక్కువే. ఎగువ ప్రాంతాల్లో వర్షాల్లేక, కృష్ణానదికి వరదలు రాక జూరాలలోకి నీరు ఆశించిన స్థాయిలో చేరలేదు. దీంతో ఆయకట్టుకు నీరివ్వలేకపోవడంతో నారుమళ్లు ముదిరిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులంతా ఆగస్టుపైనే ఆశలు పెట్టుకున్నారు. జూరాల నిండినా, బోరునీటితో పంటలు పండించుకునే రైతులకు భూగర్భ జలాలు పెరగలేదు. ఈనెలలో అల్పపీడనాలు, వాయుగుండాలతో ఒకటి, రెండు తుపాన్లు ప్రతియేటా వస్తుండడంతో వర్షపాతం సాధారణానికి మించి నమోదయ్యేది. 2007-08 నుంచి 2023వరకు ఆగస్టు వర్షపాతాన్ని పరిశీలిస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం వర్షాధార పంటలన్నీ పూతదశలోనే ఉన్నాయి. మరో 10-15 రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పంట దిగుబడులు విపరీతం(70 శాతం)గా తగ్గే అవకాశం ఉంది. వరుణదేవుడు ఒకటి, రెండు వర్షాలు కరుణిస్తేనే రైతులు గడ్డు పరిస్థితిని దాటలేరు. కృష్ణానది ఎగువప్రాంతమైన కర్ణాటకలో సైతం దాదాపు ఇదే తరహాలో వర్షాలు పడి ఈనెలలో నదికి వరదలు వస్తున్నాయని, ఆగస్టులో వచ్చే వర్షాలకు ప్రాజెక్టులకు సైతం నీరు వస్తుందని రైతాంగం ఆశిస్తోంది.


నీరులేక వెలవెలబోతున్న యన్మన్‌గండ్ల చెరువు

స్వల్పకాలిక రకాలే సాగు చేసుకోవాలి

ఆగస్టులో సాగుకు సరిపోయే వర్షం కురిస్తే ముందస్తు యాసంగిలో సాగయ్యే స్వల్పకాలిక పంటలను వర్షాధారంగా సాగు చేసుకోవాలి. ప్రధానంగా నువ్వులు, పొద్దుతిరుగుడు, కంది రకాలు సాగు చేసుకుంటే ఉత్తమం. పంటలు సాగుచేయాలంటే నేలబాగా తడిసేలా వర్షం కురవాలని, 60 నుంచి 70 మి.మీ. వర్షపాతం నమోదైతేనే విత్తనాలు మొలకెత్తుతాయని, అంత వర్షం కురిస్తేనే పంటలు సాగు చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే ఆగస్టులో కురిసే వర్షాలకు ఎట్టి పరిస్థితుల్లో రైతులు వేరుశనగ, ఆముదం పంటలు సాగు చేయవద్దని, ఈ పంటలను అక్టోబర్ తర్వాతే సాగు చేయాలని సూచిస్తున్నారు.

ఐదెకరాలు ఎండిపోతోంది..



కాలం మంచిగా అవుతుందనుకుని ఐదెకరాల్లో మొక్కజొన్న పంట వేసుకున్న. వరుణదేవుడు కరుణించటం లేదు. వ్యవసాయ అధికారులు చెప్పిన పద్ధతులు పాటిస్తున్న. వారంరోజుల్లో వర్షం రాకుంటే మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోవడమే.

- పెంటయ్య, నాయినినోనిపల్లి, హన్వాడ మండలం

గట్టిగా వర్షం పడితేనే వరి సాగు పెరుగుతుంది..



గట్టిగా మంచిగ వర్షం పడితేనే వరిసాగు పెరుగుతుంది. జిల్లాలో 1,43,445 వేల ఎకరాల్లో వరిసాగు అంచనా వేసినం. అందులో కేవలం 23,453 వేల ఎకరాల్లో సాగవటం ఆశ్చర్యం. ఆగస్టు చివరివరకు వర్షం పడినా చెరువులు, కుంటలు నిండితే నాట్లు వేస్తారు. వర్షాలు గట్టిగా పడితే 50శాతం నాట్లువేసే అవకాశం ఉంది. బోర్లన్నీ ఇప్పటికే ఆపిఆపి పోస్తున్నాయి.

- వెంకటేశ్, ఏడీఏ, మహబూబ్‌నగర్

పునరావాస కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు

» కలెక్టర్ సిక్తాపట్నాయక్
» పునరావాస గ్రామాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే


పునరావాస గ్రామంలోని ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మక్తల్‌రూరల్, ఆగస్టు 8 : నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని పునరావాస కేంద్రాలను గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. ముందుగా భూత్పూర్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు గ్రామంలోని పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం భూత్పూర్ రిజర్వాయర్ నుంచి వస్తున్న నీళ్ల ఊటను కలెక్టర్ పరిశీలించారు. భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఈ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ప్రకటించకపోవడంతో ప్రస్తుతం గ్రామస్థులు ఉంటున్న ఊర్లోకి రిజర్వాయర్ నీళ్ల ఊట ఊరుతుందని తద్వారా గ్రామస్థులు కొత్త నివాసాలను నిర్మించుకోలేక వారి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైందని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ గత 20 సంవత్సరాలుగా సమస్య ఉందని, పాత ఫైల్‌ను చూసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వైపు నుంచి, పొలిటికల్ వైపు నుంచి సహాయం తీసుకుంటామని ఆమె చెప్పారు. అనంతరం జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలైన అనుగొండ, అంకెన్‌పల్లి, గడ్డంపల్లి, దాధన్‌పల్లి గ్రామాలను ఎమ్మెల్యేతో కలిసి పర్యటించిన కలెక్టర్ స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగంగా అనుగొండ క్లస్టర్‌లోని గడ్డంపల్లి రైతువేదిక వద్ద మొక్కలు నాటారు. అయితే జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన గ్రామాల్లోకి మొసళ్లు, పాములు, తేళ్లు తదితర విషపూరితమైన జంతువుల వలన ప్రజల ప్రాణాలకు ఇబ్బంది అవుతోందని, జీవో నెంబర్ 1050 ద్వారా అనుగొండ, అంకెన్‌పల్లి, దాధన్‌పల్లి గ్రామాలను పునరావాస కేంద్రాలుగా ప్రకటించడం జరిగిందని అప్పటినుంచి ఇప్పటివరకు సుమారు 15 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడం, ఆర్‌అండ్‌ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థనపై స్పందించిన కలెక్టర్ పునరావాస కేంద్రాల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంతకుముందు కలెక్టర్ మక్తల్ చెరువు కట్టపై మునిసిపల్ దుకాణ సముదాయం నిర్మాణం కోసం ఎమ్మెల్యేతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో మధుమోహన్, ఎస్‌డీసీ, ఇరిగేషన్ శాఖల అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను పరిశీలించిన డీఐవో


జడ్చర్లలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐవో డాక్టర్ పద్మజ

జడ్చర్ల, ఆగస్టు 8 : జడ్చర్ల మునిసిపాలిటీ, నాగసాల సమీపంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను గురువారం జిల్లా టీకీకరణ అధికారి(డీఐవో) డాక్టర్ పద్మజ పరిశీలించారు. కిచిడి, కట్ట(పచ్చిపులుసు) తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. పాఠశాలలోని సిక్ రూమ్, డ్రగ్స్ స్టాక్, కిచెన్‌లను ఈ సందర్భంగా పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్ వ్యాధులు ప్రబలే సమయమని, సీజనల్ వ్యాధుల గురించి వివరించి, నివారణ చర్యలను వివరించారు. జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తొమ్మిది మంది విద్యార్థులలో బుధవారం సాయంత్రమే ఐదుగురు డిశ్చార్జి కాగా, గురువారం మిగిలిన నలుగురు విద్యార్థులను డిశ్చార్జి చేశారు. డిశ్చార్జి అయిన విద్యార్థులను పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిక్ రూమ్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. అంతకుముందు జడ్చర్ల అర్బన్ హెల్త్ సెంటర్‌ను డీఐవో పరిశీలించారు. చైతన్యనగర్‌కాలనీలో డ్రైడే, జ్వర సర్వేను పరిశీలించారు. రెండు, మూడు రోజుల పాటు నీటిని నిల్వ ఉంచరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు వివరించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మనుప్రియ, ఆర్‌బీఎస్‌కే అధికారులు డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రవీణ్ ఉన్నారు.

పర్యాటక అభివృద్ధికి చర్యలు

» అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ టీఎఫ్.శివానీ డోగ్రా


అమరగిరిలో పర్యాటక ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ టీఎఫ్.శివానీ డోగ్రా

కొల్లాపూర్, ఆగస్టు 8 : ఉమ్మడి పాలమూరు జిల్లాలో దట్టమైన అడవులు, ఎత్తయిన కొండలు, ఏరులై పారే కృష్ణానది అందాలకు ప్రసిద్ధిగాంచిన కొల్లాపూర్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో పర్యాటక రంగం మరింత అభివృద్ధి కానుంది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి పర్చేందుకు గాను గురువారం సోమశిల, అమరగిరి, కృష్ణానది తీర ప్రాంతాల్లో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ టీఎఫ్.శివానీ డోగ్రా ఐఎఫ్ఎస్, జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్‌గోపిడీలు పర్యటించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండలం అమరగిరి పర్యాటక ప్రాంతంలో కృష్ణానది తీరాన కాటేజీల నిర్మాణాలు, వాచ్‌టవర్ పనులు చేపట్టడానికి అధికారులు స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా సోమశిలలో ఈకో పార్కులు, పలు అభివృద్ధి పనులు నిర్వహించేందుకు అధికారుల బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. కార్యక్రమంలో ఫారెస్టు డివిజన్ అధికారులు తిరుమల్‌రావు, రామ్మూర్తి, రామ్మోహన్, సుశాంత్, ఫారెస్టు రేంజర్ అధికారి చంద్రశేఖర్, సెక్షన్ అధికారులు కాశన్న, ముజీబ్‌ఘోరి, బయ్యన్న, శివ, జయరాజ్, మంజుల, బీట్ ఆఫీసర్లు నాగార్జునగౌడ్, లక్ష్మయ్య, వెంకటయ్య ఉన్నారు.

ముగిసిన క్రీడా సమ్మేళనం


పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న వ్యాయామ అధ్యాపకులు

బిజినేపల్లి, ఆగస్టు 8 : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం ప్రారంభమైన తెలంగాణ క్లస్టర్ స్థాయి క్రీడా సమ్మేళనం రెండు రోజుల పాటు జరిగి గురువారం ముగిసినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. రెండురోజుల పాటు జరిగిన వివిధ క్రీడా పోటీల్లో న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన విద్యార్థులను రీజనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎస్‌బీఐ మేనేజర్ యల్లన్న, వ్యాయామ అధ్యాపకులు సత్యజ్యోతి, పర్వేష్, మదన్, జి.భారతి, భాస్కరాచారి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

ఏడేళ్ల బాలికపై అత్యాచారం

» పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు
» నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

కొల్లాపూర్, ఆగస్టు 8 : ఏడేళ్ల బాలికపై 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు డీఎస్పీ శ్రీనివాస్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం పల్లెపాడుకు చెందిన నరసింహ(45) కొల్లాపూర్ పట్టణ శివారులో మేకలు కాస్తూ పట్టణంలో నివాసం ఉండే ఓ కుటుంబంతో పరిచయం ఏర్పరచుకొని ప్రతీ రోజు వారి ఇంటి వద్ద కూర్చునేవాడు. రోజు మాదిరిగానే బుధవారం కూడా మేకలు కాస్తూ ఆ ఇంటికెళ్లాడు. ఇంట్లో తల్లిదండ్రులు లేరని గ్రహించి బడికి వెళ్లకుండా ఇంటి బయట ఆడుకుంటున్న ఏడేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి అదే ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. సాయంత్రం కూలీ పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు తమ కుమార్తె అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కడుపులో నొప్పిగా ఉన్నదని జరిగిన విషయాన్ని తల్లిదండ్రులతో బాలిక చెప్పడంతో వారు హుటాహుటిన కొల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. గురువారం కొల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ నిందితునిపై బాధిత తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని, రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు.

లగ్జరీ బస్సుల్లో ప్రయాణించి లక్కీ ప్యాసింజర్లు అవ్వండి : ఆర్‌ఎం


లక్కీడిప్ తీస్తున్న ఆర్‌ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ టౌన్, ఆగస్టు 8 : ఉమ్మడి జిల్లాలోని లగ్జరీ బస్సుల్లో ప్రయాణించి లక్కీ ప్యాసింజర్లవ్వచ్చని ఉమ్మడి జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వి.శ్రీదేవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఉమ్మడి జిల్లాలోని 10 డిపోల సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన వారి టికెట్లను బస్టాండ్‌లోని ప్రయాణికులతో లక్కీడిప్ తీయించారు. సూపర్ లగ్జరీ విజేతలుగా భాగ్యలక్ష్మీ, వీఎస్‌చారి, అబ్దుల్ సత్తార్‌లు మొదటి, రెండవ, మూడవ విజేతలుగా నిలిచారని, అలాగే డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన చంద్రకళ, జి.సరస్వతి, లక్ష్మీలు వరుస విజేతలుగా నిలిచారని ఆమె తెలిపారు. వీరి టికెట్ల వెనుక ఉన్న ఫోన్ నెంబర్ల ద్వారా వారిని పిలిపించి బహుమతులను అందజేస్తామని ఆర్‌ఎం తెలిపారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలకు గురి కాకుండా, సురక్షిత ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం లక్ష్మీధర్మ, పీవో శ్రీనివాస్‌రెడ్డి, డీఎం సుజాత, ఎస్‌ఎం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ

» ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

అచ్చంపేట టౌన్, ఆగస్టు 8 : ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం బక్కలింగాయపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బక్కలింగాయపల్లి గ్రామానికి చెందిన కేతావత్ బోడ్యా(42) అదే గ్రామానికి చెందిన రవితో కలిసి అచ్చంపేట నుంచి బక్కలింగాయపల్లి గ్రామానికి వెళ్తుండగా బక్కలింగాయపల్లి నుంచి అచ్చంపేటకు వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ శ్రీశైలంతో పాటు, ప్రయాణికులు వారిని బస్సులో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స అందించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈ విషయమై ఎస్సై పవన్‌కుమార్‌ని వివరణ కోరగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి..

జడ్చర్ల, ఆగస్టు 8 : జాతీయ రహదారి జడ్చర్ల పట్టణంలోని ఏఎస్సార్ గార్డెన్ సమీపంలో గుర్తు తెలియని వాహనం బైకును ఢీ కొట్టింది. ప్రమాదంలో బైకుపై వెళ్తున్న జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన సింగిదాస్ చెన్నయ్య(44) మృతి చెందాడు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉదండాపూర్ నుంచి జడ్చర్లకు బైకుపై వస్తున్న చెన్నయ్య బైకును హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చెన్నయ్యను 108లో జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో షాద్‌నగర్ సమీపంలో మృతిచెందాడు. చెన్నయ్య భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

వివాహిత అదృశ్యం

ఉండవెల్లి, ఆగస్టు 8 : జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం చిన్న ఆముదాలపాడు గామానికి చెందిన మేరమ్మ అనే వివాహిత బుధవారం అదృశ్యమైంది. ఎస్సై శ్రీనివాస్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గురుప్రసాద్, మేరమ్మ దంపతులకు ఇద్దరు సంతానం. కొన్నిరోజుల నుంచి మేరమ్మ భర్తపై అనుమానం వ్యక్తం చేస్తూ గొడవ పడేది. ఈనెల ఆరున భర్త గురుప్రసాద్ నంద్యాలకు వెళ్లాడు. మేరమ్మ అదేరోజు రాత్రి పక్కింట్లో ఉంటున్న ఈశ్వరయ్య సెల్ నుంచి భర్తకు ఫోన్ చేసి ఎక్కడెక్కడ తిరుగుతున్నావంటూ ఫోన్‌లోనే గొడవ పడింది. దీంతో భర్త ఫోన్ కట్ చేశాడు. బుధవారం ఆమె పిల్లలను వదిలి ఇంటినుంచి కనిపించకుండా వెళ్లిపోయింది. పిల్లవాడు ఏడుస్తుండటంతో పక్కింటి ఈశ్వరయ్య గురుప్రసాద్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆయన అన్నిచోట్లా వెతికి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

యువతి అదృశ్యం

ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన ఓ యువతి(24) అదృశ్యమైనట్లు ఎస్సై శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. బుధవారం బయటకు వెళ్లిన ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు అన్నిచోట్లా వెతికారు. గురువారం తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 8 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్పీ పరేడ్ మైదానంలో వేడుకలు ఉంటాయని, వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చే వారిని ఆహ్వానించడం, ప్రొటోకాల్ తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై నివేదిక సిద్ధం చేయాలని సీపీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులదే కీలకపాత్ర

నారాయణపేట టౌన్, ఆగస్టు 8 : పాఠశాల నిర్వహణలో వ్యాయామ ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం డీఈవో అబ్దుల్ ఘనీ అధ్యక్షతన నిర్వహించగా, ట్రైనీ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారన్నారు. డీఈవో అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ జిల్లా నుంచి 14 మంది స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికయ్యారని తెలిపారు. మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు కొంత బడ్జెట్‌ను కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు, ఏఎంవో విద్యాసాగర్, ఎస్‌వో శ్రీనివాస్, డీవైఎస్‌వో వెంకటేష్, హెచ్‌ఎం వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ సందర్శన

నారాయణపేట, ఆగస్టు 8 : నారాయణపేట మునిసిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎనిమల్ బర్త్ సెంటర్‌ను మునిసిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, మునిసిపల్ కమిషనర్ సునిత గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణంలో ఉన్న వీధి కుక్కలను అదుపులోకి తీసుకొని ఆపరేషన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గించొద్దు



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న సీఐ రాజేందర్‌రెడ్డి, కేంద్ర బలగాలు

మరికల్, ఆగస్టు 8 : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చిత్తనూర్, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక శక్తులు అల్లరి మూకల నుంచి ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, సీఐలు రోషన్, రాజు మరికల్ రెండో ఎస్ఐ కృష్ణయ్య, ఏఎస్ఐ ఎల్లయ్య పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన పాఠశాల ప్రహరీ

మక్తల్, ఆగస్టు 8 : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ కూలింది. గురువారం రాత్రి ఎవరూ లేని సమయంలో ప్రహరీ కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎస్సీ బాలికల వసతి గృహం గోడ పక్కనే ఉండటంతో ఆ గోడ నెర్రెలు బారింది. బాలికల వసతి గృహం గోడ కూలిపోయే ప్రమాదం ఉన్నందున ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని పలురువు కోరుతున్నారు.

బుద్దదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి



బుద్దదేవ్ భట్టాచార్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

మక్తల్, ఆగస్టు 8 : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య అకాల మరణం చెందటం పట్ల సీపీఎం పార్టీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ బుద్దదేవ్ భట్టాచార్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. ఏరియా కమిటీ కార్యదర్శి ఆంజనేయులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజులు, వాకిటి ఆంజనేయులు, నాయకులు భరత్‌కుమార్, వెంకటయ్య, లక్ష్మణ్, సూర్యప్రకాష్, గజ్జలప్ప, చంద్రాములు పాల్గొన్నారు.

పండుగ సాయన్నకు ఘన నివాళి

మక్తల్ రూరల్, ఆగస్టు 8 : మండలంలోని బొందల్‌కుంట గ్రామంలో గురువారం పండుగ సాయన్న జయంతిని బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సేలేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, మాట్లాడారు. నీరటి వెంకటేష్, భైరంకొండ వెంకటయ్య, బొడ్రాయి నర్సిములు, పెద్ద ఆంజనేయులు, కె.నర్సిములు, గుర్రం వెంకటయ్య, గుడిసె నరసింహులు, పెద్ద కథలప్ప పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట న్యూటౌన్, ఆగస్టు 8 : యువత హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ అన్నారు. గురువారం నారాయణపేట డిగ్రీ కళాశాలలో యూత్ ఫెస్ట్ రీడ్ రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ప్రోగ్రాం అధికారి సాయిరామ్, టీబీ సూపర్‌వైజర్ శ్రీధర్, నారాయణగౌడ్, ఎండీ రియాజ్‌ఖాన్, భిక్షపతి పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి

నారాయణపేట, ఆగస్టు 8 : జిల్లా వ్యాప్తంగా గురువారం భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నాగ దేవతల వద్దకు వెళ్లి కొబ్బెరి, నీటిని పోసి పూజలు నిర్వహించారు. మరి కొందరు ఉపవాస దీక్షలు చేపట్టి పాముల పుట్ట వద్దకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా నేడు నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.



నాగులకు పూజ చేస్తున్న చిన్నారులు

నేడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నారాయణపేట న్యూటౌన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డులో బీఆర్ఎస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే కార్యాలయ భవనంలోనే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఆర్ రెడ్డి ప్రారంభిస్తారని, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

దళితులపై దాడులను అరికట్టాలి

నారాయణపేట, ఆగస్టు 8 : దళితులపై దాడులను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న పేర్కొన్నారు. గురువారం నారాయణపేటలో జరిగిన సీపీఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ దేశంలో లేని అత్యున్నత రాజ్యాంగాన్ని రాసి భారత జాతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందించారని, కానీ కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచే ఆలోచన చేస్తోందని విమర్శించారు. సీపీఐ నాయకులు వెంకటేష్, బాలయ్య, మానయ్య, బాలకృష్ణ, జంపన్న పాల్గొన్నారు.

డయల్ 100 సేవలు కీలకం

» ఎస్పీ యోగేష్ గౌతమ్



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, ఆగస్టు 8 : శాంతి భద్రతలు కాపాడటంలో డయల్ 100 సేవలు కీలకం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం నారాయణపేట ఎస్పీ కార్యాలయ కాన్ఫరెన్స్ కార్యాలయంలో బ్లూకోట్స్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా వాహనాలు తిరిగే రూట్ మ్యాప్‌ను, సమయాన్ని చూపిస్తూ పలు సూచనలు చేశారు. శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూకోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ, రక్షణను కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉందన్నారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే వర్టికల్ విభాగంలో ఉన్న బ్లూకోట్స్ సిబ్బంది ముందు వరుసలో ఉండి, ఆపద సమయంలో తక్షణమే స్పందించి అండగా నిలవాలన్నారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న సాంకేతికత దృష్ట్యా ఈ తరహాలోనే నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. నేరాలు అరికట్టడంలో పోలీస్ వ్యవస్థలో కూడా మార్పులు రావాలని కోరారు. డయల్ 100కు కాల్స్ వచ్చినప్పుడు బ్లూకోట్స్ సిబ్బంది బాధితులకు సహాయం చేయాలన్నారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. నేర నియంత్రణలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల దగ్గర పాయింట్ బుక్ ఏర్పాటు చేసి ప్రతి రోజు తనిఖీ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, డయల్ 100 సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సహకరించండి

» సమావేశంలో కాడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



మాట్లాడుతున్న కాడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

కోస్గి రూరల్, ఆగస్టు 8 : పట్టణ అభివృద్ధికి ప్రజలు సహరించాలని కాడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ కోరారు. గురువారం కోస్గి మునిసిపల్ కార్యాలయంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు, స్థలాలు కోల్పోయిన బాధితులతో వారు సమావేశం అయ్యారు. సయ్యద్ పహడ్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో రోడ్డు విస్తరణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా బాధితులు తమకు మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని, మరి కొందరు ప్రభుత్వమే ఇళ్ల స్థలాలను ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కాడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణలో కమర్షియల్ స్థలాలు, ఇల్లు కోల్పోయిన బాధితుల వివరాలు, ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని, ప్రతీ ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని, ఎలాంటి అవాంతరాలు సృష్టించరాదని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ శశీధర్, తహసీల్దార్ శ్రీనివాసులుతో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ మండల నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, బెజ్జు రాములు, తుడుం శ్రీను, అన్న కిష్టప్ప, నరేందర్ పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

» పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

» ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల



మొక్క నాటి నీరు పోస్తున్న ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల

మరికల్, ఆగస్టు 8 : మొక్కలతోనే మానవ మనగడ సాధ్యం అని ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల అన్నారు. గురువారం మండలంలోని అప్పంపల్లి గ్రామంలో 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, పల్లె దవాఖానను పరిశీలించారు. మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. ప్రధానంగా వర్షాకాలం కావడంతో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఖాళీ ప్రదేశాల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థ పదార్థాలతో కలిగే అనార్థాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడా కూడా చెత్తను బయట పారబోయకుండా చెత్త ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, తద్వారా కాలుష్యాన్ని సైతం నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో పావని, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దండు శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

» సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి యత్నం



మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము

నారాయణపేట టౌన్, ఆగస్టు 8 : కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము అన్నారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టారు. కలెక్టరేట్‌కు వెళ్లేందుకు యత్నించగా మునిసిపల్ పార్కు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఇచ్చిన హామీలతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని విమర్శించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి తెల్ల రేషన్‌కార్డు ఇవ్వాలని, అర్హులైన వారికి పింఛన్లు అందించాలన్నారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) నాయకులు ఎం.సలీం, బి.యాదగిరి, జయలక్ష్మి, రాము, నరసింహులు, ప్రశాంత్, భగవంతు, చెన్నారెడ్డి, నారాయణ, సౌజన్య పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంచాలి

మరికల్, ఆగస్టు 8 : విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంచాలని జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాశ్ అన్నారు. గురువారం మండలంలోని కన్నమూర్ ఉన్నత పాఠశాలలో భౌతిక, జీవ శాస్త్రం ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్‌పై పట్ల ఆసక్తి శాస్త్రీయ దృక్పథం, ప్రయోగ నైపుణ్యాలు, పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్స్ ప్రక్రియకు విద్యార్థుల పేర్లు నమోదు చేయాలన్నారు. ఇందుకు సెప్టెంబరు 15 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మండలాల వారిగా సైన్స్ ఫోరం ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా అంజయ్య, ఉపాధ్యక్షురాలిగా అనురాధ, ప్రధాన కార్యదర్శిగా రమేష్, ధన్వాడ మండల అధ్యక్షురాలిగా శైలజ, ఉపాధ్యక్షురాలిగా మహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ గౌస్, నర్వ మండల అధ్యక్షుడిగా విజయ్‌కుమార్, ఉపాధ్యక్షురాలిగా నిహారిక, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీవీ రామన్ జిల్లా అధ్యక్షుడు బీజీ కనకప్ప, మధ్యాహ్న భోజనం ఇన్‌చార్జి యాదయ్య శెట్టి, కాంప్లెక్స్ హెచ్‌ఎం బాలనారాయణ, సైన్స్ ఫోరం మండల అధ్యక్షుడు అంజయ్య, ఉపాధ్యక్షురాలు అనురాధ, సీఆర్పీ శివకుమార్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

» మునిసిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ



పులిమామిడిలో నిర్వహించిన 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, సిబ్బంది

నారాయణపేట, ఆగస్టు 8 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విరివిగా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని మునిసిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, కమిషనర్ సునిత పిలుపునిచ్చారు. 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా గురువారం మార్కెట్ లౌన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. మురుగు నీటిలో ఆయిల్ బాల్ వదిలి దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. మునిసిపల్ అధికారులు కిరణ్, శ్రీనివాస్, చెన్నకేశవులు, శ్రీధర్ పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

నారాయణపేట రూరల్, ఆగస్టు 8 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్ చందన అన్నారు. గురువారం మండలంలోని కోటకొండలో నిర్వహించిన 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి అంటు వ్యాధులు రాకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. పీహెచ్‌ఎస్‌ఎం సునంద, సూపర్‌వైజర్లు ప్రభావతి, సరస్వతి, ఏఎన్‌ఎంలు అనురాధ, ముస్కాన్, ఆశ వర్కర్లు అంజమ్మ, కృష్ణవేణి, కల్పన, నరసమ్మ, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

దామరగిద్ద, ఆగస్టు 8 : 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్య క్రమంలో భాగంగా దామరగిద్ద జడ్పీహెచ్‌ఎస్ పాఠ శాలలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో సాయిలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ ఐశ్వర్య, సూపర్‌వైజర్ కిష్టమ్మ, ఏఎన్‌ఎం ప్రమీల పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొత్తపల్లి, ఆగస్టు 8 : 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా గురువారం భూనీడు గ్రామంలో సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంఎల్‌హెచ్‌పీ వెంకటేష్, ఏఎన్‌ఎం నర్సింగమ్మ, పంచాయతీ కార్యదర్శి రఫీ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి

మాగనూరు, ఆగస్టు 8 : 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మాగనూరు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగజ్యోతి, హెచ్‌ఎం మురళీధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, సూపర్‌వైజర్ వెంకటయ్యగౌడ్, ఏఎన్‌ఎం సుధ పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో అవగాహన ర్యాలీ

ఊట్కూర్, ఆగస్టు 8 : మండలంలోని అమీన్‌పూర్, పగిడిమారి, వల్లంపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, పులిమామిడిలో ఎంపీడీవో ధనుంజయ్‌గౌడ్ 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని సందర్శించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఊట్కూర్ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రభు త్వ కార్యాలయాలు, హస్టల్, పాఠశాలల వద్ద దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారు. డాక్టర్ భావాని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ఎంపీహెచ్‌వో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వదులుతున్న పారిశుధ్య సిబ్బంది



మాగనూరులో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఆశ వర్కర్లు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నారాయణపేట, ఆగస్టు 8 : జనగామలో ఇద్దరు న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం మూడవ రోజు నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందునామాజీ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. దామోదర్‌గౌడ్, చెన్నారెడ్డి, రఘువీర్‌యాదవ్, నారాయణ, విజయ్, మహబూబ్ అలీ, కుర్మన్న, ప్రవీణ్, వినోద్ ఆపాల్గొన్నారు.

వెంటనే డ్రైనేజీలు నిర్మించాలి



అంబేడ్కర్‌నగర్‌లో నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఆగస్టు 8 : మక్తల్ పట్టణంలోని 10వ వార్డు అంబేడ్కర్ నగర్‌లో గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పర్యటించారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువన శబరికాలనీ, ఎల్లమ్మకుంట నుంచి వస్తున్న వర్షపు నీరు, మురుగు నీరు అంబేడ్కర్ నగర్‌లో ఇళ్ల మధ్యన నిలిచి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ భోగేశ్వర్లుకు సూచించారు.

న్యాయవాదులకు కొత్త చట్టం బుక్కుల పంపిణీ

నారాయణపేట, ఆగస్టు 8 : భారత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం బుక్కులను గురువారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందునామాజీ న్యాయవాదులకు పంపిణీ చేశారు. జూనియర్ లాయర్లు కొత్త చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయవాదులు నారాయణ, కుర్మన్న, శివరాజ్, మదన్ పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదినం

కోస్గి రూరల్, ఆగస్టు 8 : కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కోస్గి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఘనంగా లోకపల్లి లక్ష్మమ్మ పల్లకీ సేవ



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్, ఆగస్టు 8 : లోకపల్లి లక్ష్మమ్మ ఉత్సవాలు గురువారం పల్లకీ సేవతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పూజారి సోమశేఖర్ స్వామి ఇంటి నుంచి పల్లకీ సేవతో ఎక్లాస్‌పూర్ ఆలయానికి చేరుకున్నారు. అదే విధంగా మొదటి శ్రావణ శుక్రవారం భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్ దర్శనం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి అశోక్, పిల్లి నర్సిములు, చంద్రశేఖర్‌గౌడ్, గొల్లబుగ్గన్న, ఉషప్ప, దినేష్ లాహోటీ, భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు భీంరెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

నారాయణపేట రూరల్, ఆగస్టు 8 : రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా మోసం చేసిందని కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్ అన్నారు. గురువారం నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో బీజేపీ రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు వస్తుందని నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని విమర్శించారు. తెలంగాణ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న వారికి న్యాయం చేయడం కోసం బీజేపీ రచ్చబండ ద్వారా సంతకాల సేకరణ చేపట్టిందన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సింహులు, మండల అధ్యక్షుడు సాయిబన్న, బాల్‌రెడ్డి, కార్తికేయ, నారాయణరెడ్డి, ఓబప్ప, శ్రీనివాస్, నవత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

నారాయణపేట రూరల్, ఆగస్టు 8 : మరికల్ జడ్పీహెచ్‌ఎస్‌లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యుడిగా విధులు నిర్వహిస్తున్న మఠం శివ శంకర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా గురువారం పేట డీఈవో కార్యాలయంలో డీఈవో అబ్దుల్ ఘనీ ఉపాధ్యాయుడిని శాలువాతో సత్కరించారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భారతీయ పారిశ్రామిక రంగం పాత్ర, టెలికాం సెక్టార్‌పై అధ్యయనం అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ జి.రామకృష్ణ గైడెన్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, జీసీడీవో పద్మనళిని, ఉపాధ్యాయులు నర్సింహాచారి, నరసింహా, శ్రీనివాస్, అశోక్, ధనుంజయ, వెంకటేష్ పాల్గొన్నారు.